నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
2 అక్టోబర్ 2024
పేజీలు 8


నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# లా కోర్సులు @ ఎన్‌ఎల్‌యూ ఢిల్లీ

## ఏఐఎల్ఈటీ-2024

*'లా' కెరీర్ ఎవర్‌గ్రీన్ కెరీర్‌లో ఒకటి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు ప్రముఖుల్లో ఎక్కువమంది న్యాయ విద్యను అభ్యసించినవారే కావడం గమనార్హం. నిత్యనూతనంగా, చాలెంజింగ్‌గా ఉండే కెరీర్ ఇది. కొన్నేండ్లుగా న్యాయవిద్యపై ఎక్కువమంది ఆసక్తి చూపిస్తున్నారు. దీనికి కారణం ఉపాధి అవకాశాలతో పాటు సమాజంలో మంచి పేరు పొందడం ప్రధాన కారణం. ఇటీవల కాలంలో సాఫ్ట్‌వేర్, పోలీస్, రియల్ ఎస్టేట్, మీడియా వంటి రంగాల్లో పనిచేస్తున్నవారు సైతం ఈ కోర్సుల్లో ఎక్కువగా చేరుతున్నారు. లా కోర్సులు చేసి క్లాట్ వంటి జాతీయస్థాయి పరీక్షలో మంచి ప్రతిభ చూపిన వారికి కార్పొరేట్ కంపెనీలు సైతం ఆకర్షణీయమైన వేతనాలతో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి. లా కోర్సులకు పేరొందిన కాలేజీలు చాలా ఉన్నాయి. వాటిలో ప్రతిష్ఠాత్మకమైనది ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ. ఇక్కడ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఏఐఎల్ఈటీ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా..*

### ఎన్‌ఎల్‌యూ

దేశంలో ప్రతిష్ఠాత్మక న్యాయ విద్యా కళాశాలల్లో ఇది ఒకటి. నేషనల్ లా యూనివర్సిటీ ఢిల్లీలో 2008లో ప్రారంభమైంది. 2010లో ఎన్‌ఎల్‌యూ పూర్తి స్థాయి క్యాంపస్ అందుబాటులోకి వచ్చింది. ఈ సంస్థలో ప్రవేశాల కోసం ప్రత్యేక పరీక్ష నిర్వహిస్తారు. ఈ సంస్థలో ప్రవేశాల కోసం క్లాట్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకోరు.

### అందించే కోర్సులు - అర్హతలు

**యూజీ కోర్సులు**

ఐదేండ్ల బీఏ ఎల్‌ఎల్‌బీ (ఆనర్స్) ప్రోగ్రామ్- సీట్ల సంఖ్య- 120

బీకాం ఎల్‌ఎల్‌బీ (ఆనర్స్) నాన్ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్- సీట్ల సంఖ్య- 60

**పీజీ కోర్సులు**

ఎల్‌ఎల్‌ఎం (నాన్ రెసిడెన్షియల్ ఏడాది ప్రోగ్రామ్)- సీట్ల సంఖ్య- 80

ఎల్‌ఎల్‌ఎం (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ లా అండ్ మేనేజ్‌మెంట్)- సీట్ల సంఖ్య- 25

ఎంఏ (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ లా అండ్ మేనేజ్‌మెంట్ ) ప్రోగ్రామ్-సీట్ల సంఖ్య- 25

పీహెచ్‌డీ (లా, సోషల్ సైన్సెస్)- సీట్ల సంఖ్య- 31

### అర్హతలు

- బీఏ ఎల్‌ఎల్‌బీ (ఆనర్స్) కోర్సుకు ఇంటర్ లేదా తత్సమాన పరీక్షలో కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు 40 శాతం మార్కులు వస్తే సరిపోతుంది) లేదా 2024 మార్చి/ ఏప్రిల్‌లో ఫైనల్ ఇయర్ పరీక్షలు రాస్తున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎల్‌ఎల్‌ఎం కోర్సుకు ఎల్‌ఎల్‌బీలో కనీసం 50 శాతం మార్కులతో (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు 45 శాతం మార్కులతో) ఉత్తీర్ణత. 2024లో ఎల్‌ఎల్‌బీ ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌కు ఎల్‌ఎల్‌ఎంలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు అయితే 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత.

**నోట్:** ఏఐఎల్ఈటీ స్కోర్ ద్వారా ఢిల్లీ ఎన్‌ఎల్‌యూతోపాటు ఉత్తరాదిన కొన్ని న్యాయ కళాశాలలు ఈ స్కోర్‌తో ప్రవేశాలు కల్పిస్తాయి.

### పరీక్ష విధానం

- ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తారు. కాలవ్యవధి 90 నిమిషాలు.
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్‌లో ఉంటుంది.
- పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు.
- పరీక్షలో మొత్తం 150 ప్రశ్నలు. 150 మార్కులు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది.
- ప్రతి తప్పు జవాబుకు 0.25 మార్కులు కోత విధిస్తారు.
- పరీక్షలో ఇంగ్లిష్- 50 మార్కులు, జీకే- 30, లీగల్ రీజనింగ్- 70 మార్కులు కేటాయించారు.
- రాష్ట్రంలో పరీక్ష కేంద్రం హైదరాబాద్‌లో ఉంది.





### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 18
- **పరీక్ష తేదీ:** డిసెంబర్ 8 (మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు)
- **వెబ్‌సైట్:** https://2024.nationallawuniversitydelhi.in

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ